Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
రాయలసీమ జిల్లాలు
బుధవారం | 10 జూలై 2024 | పేజీలు 8

# మంత్రిని అభినందించిన పలువురు అధికారులు



**కడప సూర్య వాస్తవం:** జెడ్పీ సర్వ సభ్యసమావేశంలో పాల్గొనే నిమిత్తం మంగళవారం ఉదయం కడప ఆర్ అండ్ బి గెస్ట్‌హౌస్‌కు రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చేరుకున్నారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మంత్రికి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రిని కలసిన వారిలో డిటిసి మీరా ప్రసాద్, కడప ఇంచార్జీ ఆర్టీవో వెంకటపతి, సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి వేణుగోపాల్ రెడ్డి, ఎం.ఆర్.వో వెంకట రమణ, ఆర్టీసీ ఆర్ ఎం గోపాల్ రెడ్డి,పలువురు అధికారులు పుష్పగుచ్ఛం అందించి ఆయనకు అభినందన ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిందని, రవాణాశాఖ, అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. మంత్రిని కలిసిన వారిలో మీడియా వారు కూడా ఉన్నారు.

# జిల్లా అభివృద్ధికి కలిసికట్టుగా నడుద్దాం

**-ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇచ్చే సూచనలు, సలహాలు తీసుకొని ఉమ్మడి జిల్లాలో జడ్పీ ద్వారా అభివృద్ధి పనులు చేపడతాం**

**- జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ**

**- జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య**



### సమావేశంలో సమస్యలు లేవనెత్తిన సభ్యులు

అనంతపురం ప్రత్యేక ప్రతినిధి (సూర్య వాస్తవం):ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇచ్చే సూచనలు, సలహాలు, సహకారాలు తీసుకొని ఉమ్మడి జిల్లాలో జిల్లా ప్రజా పరిషత్ ద్వారా అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉన్న సమావేశ మందిరంలో మంగళవారం జడ్పి సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో అనంతపురం, హిందూపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, పార్థసారథి, ఉమ్మడి జిల్లాల మిగతా 7లో

**-రైతు పక్షపాతి ప్రభుత్వంగా చరిత్రలో నిలుస్తాం**

**-జెడ్పీ సమావేశంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**-సమావేశానికి హాజరైన కడప ఎంపీ అవినాష్ రెడ్డి, కమలాపురం, బద్వేలు, మైదుకూరు, రాజంపేట శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు**

**కడప బ్యూరో సూర్య వాస్తవం:** తమది రైతు ప్రభుత్వమని, గత ప్రభుత్వం మాదిరిగా బటన్లు నొక్కకుండా ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి రైతు పక్షపాతి ప్రభుత్వంగా చరిత్రలో నిలుస్తామని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఐదు సంవత్సరాల నుంచి ప్రజలు ఎదురు చూస్తున్నారని ఆ మేర రైతులకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి న్యాయం చేస్తామని ఆయన తెలిపారు. వైఎస్ఆర్, అన్నమయ్య ఉమ్మడి జిల్లాల జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం ఈరోజు ఇన్చార్జి సమావేశం ఏ.శారద అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కడప జిల్లా కలెక్టర్ మిగతా 2లో




# కృత్రిమ రంగుల ఆహార పదార్థాలతో ప్రజారోగ్యంతో చెలగాటమాడుతున్న వ్యాపారులు

**-కొరవడిన అధికారుల నిఘా**





**రాజంపేట డివిజన్ ప్రతినిధి సూర్య వాస్తవం:** ప్రమాదకర ఆహారాల నుంచి ప్రజలను రక్షించడానికి ఇండియాలో ఎన్నో చట్టాలు ఉన్నాయి. ఆహార కల్తీ నిరోధక చట్టం-1954, ఆహార భద్రత, ప్రమాణాల చట్టం-206, ఆహార ఉత్పత్తుల కోసం కలిపే పదార్థాల నియంత్రణ నిబంధనలు-2011 తదితరాలు ఆ కోవకు చెందినవి. అయినా కొందరు రాజంపేట డివిజన్ లోని వ్యాపారుల స్వార్థం, అవగాహన లేమి, అధికారుల నిర్లక్ష్యం మూలంగా కృత్రిమ రంగులు కలి పిన నాసిరకు ఆహారపదార్థాలు విపణిని ముంచెత్తి ప్రజా రోగ్యంతో చెలగాటం ఆడు తున్నారు . కృత్రిమ రంగులను ఎక్కువగా పెట్రోలియం ఉత్పత్తుల నుంచి తయారు చేస్తున్నారు. వాటిలో సింహభాగం తేలింది. 2021లో ప్రపంచవ్యాప్తంగా కృత్రిమఆహార రంగుల విపణి విజన దాదాపు రూ.28 వేల కోట్లు ఉంటుందని అందనా అందులో అధిక వాటా భారత్, చైనా వంటి ఆసియా దేశాలదే వీటిలో ముఖ్యంగా స్వీట్లు, కొన్ని రకాల కేకులు, డ్రింకులు, వేపుకు, మసాలాలు తదితరాల్లో కృత్రిమ రంగులు ఎక్కువగా వాడుతున్నారు. ఇటీవలి కాలంలో మాంసాహార వం టకాల్లో వాటి వినియోగం విపరీతంగా పెరిగింది. మిఠాయిలు, కేవలు, మసాలాలు, మాంసా హారానికి ఎరుపురంగు, బంగాళాదుంప చిప్స్, పాఫ్ కార్న్ వంటి వాటికి పసుపు రంగు, ఐస్క్రీమ్ సూపు, బఠానీలు తదితరాలకు నీలం, ఆకుపచ్చ రంగులు వాడుతున్నారు. పట్టణంలో బిర్యానీ, తందూరీ చికెన్లలోనూ కృత్రిమ రంగులు కలుపుతున్నారు. చిన్న పిల్లలు తినే పీచు మిఠాయి పుల్ల ఫ్లాష్, జెల్లీ మొదలైన వాటిలోనూ ప్రమాదకర రంగుల వినియోగం అధికంగా ఉంటోంది. ఇవి పిల్లల శారీరక, మానసిక ఎదుగురల పై ప్రభావం చూపుతాయి. చికెన్, మటన్, చేపలు, రొయ్యలు మొదలైన మాంసాహారాలకు కృత్రిమ రంగులు అద్దడం వల్ల అవి నాణ్యంగా, తాజాగా ఉన్నట్లు కనిపిస్తాయి. దాంతో వినియోగదారులు రోజుల తరబడి నిల్వ ఉన్న వాటినీ తాజా పదార్థాలుగా భ్రమించి.తినడం వలన ప్రజలు మిగతా 2లో

# ప్రతి పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ తప్పనిసరి

**-స్టేట్ ట్రైనింగ్ కమిషనర్ ఉమాదేవి వెల్లడి**

**అన్నమయ్య సూర్య వాస్తవం:** ప్రభుత్వ, జిల్లా పరిషత్, ఏపీ మోడల్ స్కూల్ లతోపాటు అన్ని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ స్టేట్ ట్రైనింగ్ కమిషనర్, రాయలసీమ జోన్ ఇంచార్జ్ ఉమాదేవి తెలిపారు. స్టేట్ సెక్రటరీ ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం రాయచోటిలోని కస్తూరిబా గాంధీ విద్యాలయంలోని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ ను మిగతా 2లో



## గర్భిణీలు ఆరోగ్య సూత్రాలు పాటించాలి



**దువ్వూరు, సూర్య వాస్తవం:** మహిళలు ఆరోగ్యసూత్రాలు తప్పక పాటించాలని, గర్భం దాల్చినప్పటి నుంచి ప్రతిరోజు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ హేమలత,డాక్టర్ వికసిత లు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధాన మంత్రి మాతృత్వ సురక్ష యోజన పథకం కింద గర్భిణీలకు ప్రభుత్వ వైద్యాధికారులు డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ వికసిత, డాక్టర్ హేమలత ఆధ్వర్యంలో 80 మంది గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే వైద్య సేవలను ప్రతి ఒక్కరూ సద్విని యోగం చేసుకోవాలని వారు సూచించారు. గ్రామాలలో ప్రమాద స్థాయి గర్భవతులను గుర్తించి ప్రసవ సమయంలో వారిని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చేటట్లు చేసి సుఖ ప్రసవం జరిగేటట్లు చూడాలన్నారు. సిహెచ్ఓ ,ఏఎన్ఎం లకు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణ అధికారులు విజయ్ కుమారి, రాజగోపాల్, మేరీ సువర్ణ,హెల్త్ సెంటర్ల సిహెచ్వోలు, ఏఎన్ ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల పెంపకం

### - ఏపిఓ డాక్టర్ వసంతకుమార్



**దువ్వూరు, సూర్య వాస్తవం:** మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నూరు శాతం సబ్సిడీతో పండ్లతోటల పెంపకం చేపట్టవచ్చు అని మండలం ఉపాధి హామీ పథకం ఏపీవో డాక్టర్ వసంత కుమార్ పేర్కొన్నారు. దువ్వూరులో ఉపాధి హామీ పథకం ఉపాధి హామీ పథకం కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 20 వ తేదీ వరకు హార్టికల్చర్ కు ధరఖాస్తు చేసుకోచ్చు అని తెలియజేశారు. 5 ఎకరాలు లేదా అంతకంటే తక్కువ భూమి కలిగిన చిన్న, సన్నకారు రైతులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో గలరని ఆయన తెలిపారు. మామిడి, చీనీ, సన్న నిమ్మ, జామ, సపోట, కొబ్బరి, సీతాఫలం, దానిమ్మ, నేరేడు, ఆపిల్ బేర్, డ్రాగన్ ఫ్రూట్ వంటి పండ్ల తోటలు నాటుకొంటే 3 సంవత్సరాల పాటు ప్రభుత్వం ద్వారా నూరు శాతంఉచితంగా నిర్వహణా చార్జీలు చెల్లించడం జరుగుతుంది అన్నారు. రోజా మరియు మల్లె తోటలు నాటుకొన్న రైతులకు రెండు సంవత్సరాల నిర్వహణా చార్జీలు.మునగ తోటలు నాటుకొనే రైతులకు 2 సంవత్సరాల నిర్వహణా చార్జీలు అదే విదంగా నర్సరీలు ఏర్పాటు చేసుకొని మొక్కను పెంచి ఉపాధి హామీలో నాటుకొనే రైతులకు సరఫరా చేసినట్లైతే వారికి 3 నెలల పాటు మొక్కలు పెంచిన చార్జీలు ప్రభుత్వం చెల్లిస్తుంది అన్నారు, కావున అర్హత, ఆసక్తి గల రైతులకు మండల ఉపాధి హామీ కార్యాలయంలో ఈ క్రింది పత్రాలతో మండల ఉపాధి హామీ ఏపీవో ను లేదా గ్రామ స్థాయిలో క్షేత్ర సహాయకుడు ఎఫ్ ఎసాంకేతిక సహాయకుడు టిఏని సంప్రదించాలని కోరారు, ఉపాధి జాబ్ కార్డ్, భూమి పట్టాదారు పాసుపుస్తకం నకలు, వన్ బి, సన్నా, చిన్నకారు రైతు పత్రం జాబ్ కార్డ్ లో ఉన్నవారి ఆధార్ కార్డ్ జిరాక్స్ కాఫీలు అందజేయాలన్నారు. ఈ అవకాశాన్ని దువ్వూరు మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## కంటి చూపు లేకపోతే మానవ జన్మ వృథా

**గుంతకల్లు ప్రతినిధి సూర్య వాస్తవం:** గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో ఉన్నటువంటి వాసవి కళ్యాణ మండపం నందు. మంగళవారం క్లబ్ ఆధ్వర్యంలో శంకరానంద హాస్పిటల్ వారిచే 250 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా అందులో 123 కంటి ఆపరేషన్.కొరకు ఎంపికయ్యారు లయన్స్.క్లబ్ సభ్యులు డాక్టర్ తిరుపతి నాయుడు మాట్లాడుతూ ఈ మానవ జీవితంలో. కంటి చూపు లేకపోతే మానవ జన్మ వృధా కంటి చూపు ఉంటే ఎదుటివారిని చూడగలుగుతాం ప్రపంచాన్ని చూడగలుగుతాం కంటీ చూపు. వలన చాలా ప్రయోగాలు ఉన్నాయి కొంతమంది కంటి జబ్బు వస్తే పట్టించుకోరు.ప్రతి.ఒక్కరు కంటి జబ్బులు వస్తేనే వెంటనే డాక్టర్ను సంప్రదించి వైద్యం ఉంచుకోవాలన్నారు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 7500 మందికి వైద్య పరీక్షలు చేసి ఆపరేషన్ చేయడం మాకు చాలా సంతోషంగా ఉంది ఒకరికి వైద్యం చేస్తే వారి కుటుంబాలు ఎల్లవేళలా ఒక సంతోషంగా ఉంటాయి అలాంటివారికి 7500 మందికి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి ఆపరేషన్లు. చేశాము అంటే మేము గత జన్మలో చూసుకున్న పుణ్యమే లైన్స్ క్లబ్.లో. మేము కూడా సభ్యులు కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విరుపాక్షి రెడ్డి.డాక్టర్ శాంతి ప్రియ.జయరాం రావు.షేక్షావలి. శ్రీనివాసరావు. శంకరానంద హాస్పిటల్స్ సిబ్బంది.తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## ప్రజారోగ్యంతో చెలగాటమాడుతున్న వ్యాపారులు

**(మొదటి పేజీ తరువాయి)**ఆనారోగ్యం బారిన పడుతున్నారు. ఉడికించిన ఆహార పదార్థాల్లోనే కాకుండా కారం, పసుపు, జీ, కాఫీపొడి మొదలైన వాటిలోనూ విషతుల్యమైనరంగులను కలుపుతున్నట్లు పరిశీలనలు వెల్లడిస్తున్నాయి. కృత్రిమ రంగుల ఆరోగ్యాన్ని ఎలా గుల్ల చేస్తాయన్నదానిపై సమాజంలో సరైన అవగాహన కల్పించడము చేయాలి ఇలాంటి ఆహారపదార్థాలను ఎక్కువకాలం తినడం ప్రమాదం ఉంది. పిల్లల్లో హైపర్ యాక్టివ్. అలర్జీ లక్షణాలు కనిపిస్తాయి. పురుపుల్లో మూత్రనాళ ఇనెక్షన్లతో పాటు జీర్ణకోశ వ్యాధులు, ఉబ్బసం వంటివి తలెత్తుతాయి. సింథటిక్ రంగులు స్త్రీల విషయంలో రుతుసంబంధ ఇబ్బందులు మైగ్రేన్ తలనొప్పి థైరాయిడ్ గర్భకోశ, కిన్నీ, కాలేయ వ్యాధులకు కారణమవుతు న్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నాడు. కృత్రిమ రుగుల బారినుంచి తప్పించు కోవాలంటే పలు జాగ్రత్తలు తీసుకోవాలి శుద్ధి చేసిన ఆహారపదార్థాలను కొనుగోలు చేసేటప్పుడు వాటిలో కృత్రిమ రంగులు శాయో లేదో తెలుసుకోవాలి ఇందు కోసం ఆయా ప్యాకెట్ల మీద ముద్రించి ఉన్న వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలి. విపరీతంగా సింథటిక్ రంగులు వాడు తున్న హెూటళ్లు, రెస్టారెంట్లకు దూరంగా ఉండాలి. కృత్రిమ రంగుల స్థానంలో క్యారట్, బీట్ రూట్, గోధుమగడ్డి పాల కూర, కుంకుమపువ్వు తదితరాలతో సహ జసిద్ధంగా తయారు చేసిన రంగులను వినియోగించాలి. పసుపు పొడిని వాడటం వల్ల ఆహారానికి మంచి రంగు రావడమే యాంటీబయాటిక్గా పనిచే స్తుంది. హెూటళ్లు, రెస్టారెంట్లు ఇతర ఇహార తయారీ, విక్రయ కేంద్రాల్లో అధికారు లు తరచూ తనిఖీలు నిర్వహించాలి. నిబంధనలకు విరుద్ధంగా విచ్చలవిడిగా ప్రమాదకర రంగులు వాడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ప్యాకెట్లలో విక్రయించే ఆహారాల్లో వినియోగించిన పదార్థాల గురించి వాటిపై ముద్రించేలా చూడాలి బార్గెట్లు నమూనా సేకరించి ఆహారకల్తీని కృత్రిమ రంగుల వినియోగాన్ని అరికట్టాలి. ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఏఐ) ఆమోదం పొందిన వినియోగించేలా అధికారులు చర్యలు తీసుకొవాల్సిన బాధ్యత ఉంది

## ప్రతి పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ తప్పనిసరి

**(మొదటి పేజీ తరువాయి)**తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులలో క్రమశిక్షణ, దేశభక్తి, అంకితభావం పెంపొందడానికి స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ తోడ్పడుతుందన్నారు. అంతేకాక స్కౌట్స్ శిక్షణ ద్వారా విద్యార్థులలో శారీరిక దారుఢ్యం తోపాటు మానసిక వికాసం అలబడుతుందన్నారు. దానితోపాటు విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు, ఉన్నత విలువలు సమకూరతాయన్నారు. కాబట్టి ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ ఏర్పాటుకై తమ పాఠశాల తరపున మొదట 381 రూపాయలు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. పాఠశాలలో ఉన్న విద్యార్థుల సంఖ్య ఆధారంగా యూనిట్లను ఏర్పాటు చేసుకునే సౌలభ్యం ఉందన్నారు. తమ పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులలో ఒకరిని స్కౌట్స్ మాస్టర్ గా, మరొకరిని గైడ్స్ కెప్టెన్ గా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నియమించుకోవ చ్చున్నారు. అనంతరం విద్యార్థుల ఎంపికను పూర్తి చేయాలన్నారు. గత సంవత్సరం యూనిట్ ఏర్పాటు కోసం రిజిస్ట్రేషన్ చేసిన వారు ఈ సంవత్సరం కూడా రెన్యువల్ రిజిస్ట్రేషన్ ను తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. బాలురు (స్కౌట్స్), బాలికలు( గైడ్స్) తో కూడిన స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్స్ లలో బాలురకు ఒక యూనిట్, బాలికలకు మరొక యూనిట్ ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంటే అదనపు యూనిట్లను కూడా ఏర్పాటు చేసుకోవచ్చున్నారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభంలోనే స్కౌట్ మాస్టర్లకు, గైడ్ కెప్టెన్లకు బేసిక్ శిక్షణను ఇచ్చి వారికి సర్టిఫికెట్స్ ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. అనంతరం అన్నమయ్య జిల్లా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ నందు చేరిన విద్యార్థులకు రెండు సంవత్సరాలు శిక్షణా కార్యక్రమం, క్యాంపులలో భోజన వసతి ఉచితంగా అందించబడుతుందన్నారు. విద్యార్థులకు అందించే రెండు సంవత్సరాల శిక్షణలో త్రితీయసోపానం, రాజ్య పురస్కార్ కోర్స్ ఎగ్జామ్స్ నిర్వహించి ప్రతిభ చూపిన వారికి గవర్నర్ గారిచే జారీ చేయబడిన సర్టిఫికెట్స్ ప్రధానం చేయబడుతుందన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ సర్టిఫికెట్ కలవారికి జీవో నెంబర్ 27 ప్రకారం విద్యా, ఉద్యోగ అవకాశాలలో రిజర్వేషన్ సౌకర్యం కలదన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం సంబేపల్లి, రామాపురం మండలాల కస్తూరిబా గాంధీ విద్యాలయాల్లోని భారత్ గైడ్స్ యూనిట్లను తనిఖీ చేసి స్కౌట్స్ అండ్ గైడ్స్ అభివృద్ధికి చేపట్టవలసిన కార్యకలాపాల గురించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ రాధా, అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ లక్ష్మీకర్, గైడ్ కెప్టెన్లు రమీజా, పుష్పాంజలి, హేమలత తదితరులు పాల్గొన్నారు

## జిల్లా అభివృద్ధికి కలిసికట్టుగా నడుద్దాం

**(మొదటి పేజీ తరువాయి)**లోతేటి శివశంకర్, జాయింట్ కలెక్టర్ జి.గణేష్ కుమార్, అన్నమయ్య జిల్లా జెసి ఫర్మాన్అహ్మద్ ఖాన్, కడప ఎంపీ వై.ఎస్.అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీలు రమేష్ యాదవ్, రాంగోపాల్ రెడ్డి, యంవి. రామచంద్రారెడ్డి, కమలాపురం, మైదుకూరు, బద్వేలు, రాజంపేట ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి, పుట్టా సుధాకర్ యాదవ్, డాక్టర్ సుధ, అమర్నాథ్ రెడ్డి జడ్పీ సీఈవో సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. పలువురు జడ్పీటీసీ సభ్యులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయశాఖలో జరిగిన సమీక్షలో పలువురు సభ్యులు రైతు సమస్యలపై చర్చించి ఆదుకోవాలని కోరారు. దీని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమాధానం ఇస్తూ రైతులకు న్యాయం చేస్తామని, ఎన్నికల హామీలలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన విధంగా జిల్లాలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేస్తామని, రైతులకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి సిద్ధంగా ఉ న్నామని తెలిపారు. ఉద్యానవన పంట రైతులకు అండగా నిలబడి హార్టికల్చర్ హబ్ గా ఉమ్మడి జిల్లాలను మారుస్తామని తెలిపారు. గత ప్రభుత్వంలో రైతులు ఆశించిన మేర న్యాయం జరగలేదని తమ ప్రభుత్వంలో అలా కాకుండా రైతు సమస్యలన్నింటిపై దృష్టి పెట్టి పరిష్కరిస్తామన్నారు. గత ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా పంపిణీ చేసిన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందించిన విధానంపై పూర్తిగా సమీక్ష చేస్తామన్నారు. అనంతరం పార్లమెంటు సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ పులివెందులలో అరటి సాగును ప్రొత్సహించడానికి రూ.23 కోట్లతో చేపట్టిన ఇంటిగ్రేటెడ్ కోల్డ్ స్టోరేజీకి ఏజెన్సీని గుర్తించి రైతులకు ఎప్పటిలోగా అందుబాటులోకి తెస్తారని అధికారులను ప్రశ్నించారు. వీలైనంత త్వరలోనే కోల్ట్ స్టోరేజీ ప్రారంభానికి చర్యలు తీసుకుంటామని అధికారులు హామీనిచ్చారు. పలువురు జడ్పీటీసీ సభ్యులు మాట్లాడుతూ రైతు భరోసా కింద పెండింగ్ లో ఉన్న నిధులను ఈ ప్రభుత్వంలో మంజూరు చేయాలని సభ దృష్టికి తేగా నిధులు మంజూరు చేస్తామని మంత్రి మండిపల్లి హామీనిచ్చారు. 2019 ఫిబ్రవరి తర్వాత భూములు కొనుగోలు చేసిన వారికి కూడా పీఎం కిసాన్ సొమ్ము ఇవ్వాలని కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి కోరారు. మంత్రి సమాధానం ఇస్తూ అధికారుల దృష్టికి తీసు కెళ్లారు. ఈ సమావేశంలో వివిధ శాఖలకు చెందిన అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రిని మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్, నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యేలను అధికారులు సత్కరించారు.

## చెన్నూరు మండల సమస్యలను పరిష్కరించండి

### - జిల్లా సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ చీర్ల

**చెన్నూరు, సూర్య వాస్తవం:** చెన్నూరు మండలంలో ఉన్న అపరిస్కృత సమస్యలను పరిష్కరించాలని సమస్యలతో మండల ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండల సమస్యలపై జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో మంగళవారం అధికారులతో చర్చించినట్లు ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ తెలిపారు, మంగళవారం సాయంత్రం ఆయన చెన్నూరులో విలేకరులతో మాట్లాడుతూ, జాతీయ రహదారి చెన్నూరు కొత్త రోడ్డు వద్ద ఇండ్లు ఇళ్ల స్థలాలు కోల్పోయిన బాధితులకు ఇండ్ల స్థలాలు పక్కా గృహాలు మంజూరు చేయాలని ఆయన అధికారం కోరినట్లు తెలిపారు, అదేవిధంగా జాతీయ రహదారి ఇరువైపులా అప్రోచ్ రోడ్లు, కొత్త రోడ్డు పైన బస్ షెల్టర్, ప్రధాన డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని అధికారుల దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు, అదేవిధంగా చెన్నూరులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి( పి హెచ్ సి) స్థల కేటాయింపు, అలాగే ఆస్పత్రి నిర్మాణానికి కృషి చేయాలని ఆయన సభ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలియజేశారు, ముఖ్యంగా జాతీయ రహదారి విస్తరణలో భాగంగా రోడ్డుకి ఇరువైపులా ఎక్కువ భాగం దళితులకు సంబంధించిన ఇండ్లు ఇండ్ల స్థలాలు కోల్పోవడం జరిగిందని, నేటికీ వారు కొంతమంది బాడుగ ఇండ్లలోనే మగ్గుతున్నారని వారికి న్యాయం చేయాలని ఆయన జిల్లా సర్వసభ్య సమావేశంలో చర్చించినట్లు తెలియజేశారు.



Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



## ప్రజల సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరించబడాలి -జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**రాజంపేట, డివిజన్ ప్రతినిధి సూర్య వాస్తవం:** ప్రజల సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరించబడాలని, మండలాలలో ఎటువంటి సమస్యలు ఉన్న ఉన్నా, దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, మంగళవారం మధ్యాహ్నం రాజంపేట ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డిఓ తో పాటు రాజంపేట డివిజన్ పరిధిలోని తహసిల్దార్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ ఎల్ ఏ పరిధి దాటిన సమస్యలు, సిసిఆర్సి కార్డులు తదితరు అంశాలపై దృష్టి సారించి త్వరగా వాటన్నిటిని పరిష్కరించాలన్నారు. వారం వారం మండల తాసిల్దార్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించాలని ఆర్డీవోని ఆదేశించారు. ఈ సమావేశంలో రాజంపేట ఆర్డిఓ మోహన్ రావు రాజంపేట డివిజన్ పరిధిలోని తాసిల్దార్లు పాల్గొన్నారు.

## పార్టీ కోసం పని చేస్తే పదవులు వస్తాయి



**పామిడి సూర్య వాస్తవం:** గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు జై రామ్.కుమారుడు గుమ్మను రు ఈశ్వర్ పామిడి పట్టణంలో ఉన్న. కాలనీలలో ఎక్కడైనా డ్రైనేజీ చిన్నచిన్న సమస్యలు ఉంటే తెలుగుదేశం పార్టీ నాయకులు వెళ్లి తెలుసుకోవాలని తెలియజేశారు. అందులో భాగంగానే పామిడి పట్టణంలో ఉన్నటువంటి తొమ్మిదో వార్డు నందు మంగళవారం తెలుగుదేశం పార్టీ నాయకులు కాలనీలో.పర్యటించి ప్రజలతో మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా ఉంటే చెప్పండి అని అడిగి తెలుసుకుంటున్నారు తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల అయిన తర్వాత ప్రతి ఒక్కరూ పార్టీ కోసం పని చేస్తే కచ్చితంగా పదవులు వస్తాయని ఎమ్మెల్యే గుమ్మను రు జై రామ్.చాలా సందర్భాల్లో తెలియజేశారు మన. తెలుగుదేశం పార్టీ నమ్మకంతో కూటమి అభ్యర్థిని ఎవరిని మాయమాటలు చెప్పిన ప్రతిపక్ష నాయకులు మాట వినకుండా. గుమ్మను రు జయరాం ఓటు వేశారు కనుక నీకేమైనా సమస్యలు ఉంటే త్వరలో పామిడి మండలం ఇన్చార్జి ఈశ్వర్.ఆధ్వర్యంలో పరిష్కరిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో. బి మోహన్ కృష్ణ కుమార్.నల్లబోతుల శీన.సుంకప్ప. రమణ.రఫీ. శ్రీరాములు.ఆచారి. పెద్ద రంగనాయకులు. తదితరులు పాల్గొన్నారు

## జనరల్ బాడీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే గుమ్మనూరు

**గుంతకల్లు ప్రతినిధి సూర్య వాస్తవం:** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత జిల్లా పరిషత్ కార్యాలయము నందు గల వారం జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యుడు పుంగునూరు జయరాం హాజరయ్యారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం మాదిరి కాకుండా దేశం పార్టీ అధికారంలోకి రావాలని ఉద్దేశంతో జిల్లాలో ఉన్నటువంటి కార్యకర్తలు పెద్ద ఎత్తున మన. నాయకుడు చంద్రబాబు పవన్ కళ్యాణ్ బిజెపి నాయకులు కలిసికట్టుగా ఉంటే ఏదైనా సాధిస్తారని ఉద్దేశంతోనే మన జిల్లాలో 14 నియోజకవర్గాలకు తెలుగుదేశం జెండా ఎగరేసినట్లు పనిచేశారు ఇక్కడికి వచ్చినటువంటి నాయకులందరూ ఫోటో బాధ్యతగా పనిచేస్తే మనకు మంచిది మన పార్టీకి తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం ఎంపీలు..ఎమ్మెల్యేలు ఎంపీలు తదితరులు పాల్గొన్నారు.



## కష్టాలు తీరుస్తున్న కళ్ళతల్లి గజరంపల్లి సుంకులమ్మ

**పామిడి రూరల్ సూర్య వాస్తవం:** మండల పరిధిలో ఉన్నటువంటి గజరంపల్లి గ్రామంలో వెలుసినటువంటి సుంకులమ్మ దేవాలయంలో మంగళవారం. అమ్మవారికి పలు రకాల పూలతో పండ్లతో ప్రత్యేక అలంకరణ చేశారు. అనంతరం అక్కడ ఉన్నటువంటి భక్తాదులు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల నుండి అమ్మవారిని దర్శించుకుంటున్నాము.ఇక్కడ ఉన్నటువంటి సుంకలమ్మ. అమ్మవారిని కొలిచిన వారికి కష్టాలు తీర్చే.కన్నతల్లిలా. కాపాడుకుంటూ వస్తుందని భక్తుల విశ్వాస నమ్మకం. అందుకోసమే.ఈ సంవత్సరం బోనాలకుచేసే సమయంలో. మట్టికుండలతో బోనాలు చేస్తారు. ఇక్కడ మాత్రం అమ్మవారికి ఒక భక్తుడు దాదాపు మూడున్నర లక్ష విలువచేసే వెండి బిందెలను చేయించారు మీది ఏవైనా ఇక్కడ ఉన్నటువంటి



ఆలయ పూజారి అతి చిన్న వయసులోనే భక్తి.మార్గాన్ని ఎంచుకొని హిందూ సంప్రదాయాన్ని అందరికి తెలియజేయాలని. ఉద్దేశంతోనే ఇక్కడ ఆలయ నిర్మాణం భక్కాదుల ఆధ్వర్యంలో దాదాపు 60 లక్షల ఆలయం నిర్మించడం పామిడి.మండలానికి పేరు తెచ్చే విధంగా ఉంది ఈ దేవాలయం అతి త్వరలో ప్రారంభం విగ్రహ ప్రతిష్టలు జరుగుతాయి.అప్పటినుంచి ప్రతి మంగళవారం శుక్రవారం జాతరల జరగటం ఖాయమని భక్తాదులు తెలియజేశారు.

## రాజంపేటలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**రాజంపేట,డివిజన్ ప్రతినిధి సూర్య వాస్తవం:** అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, మంగళవారం ఉదయం రాజంపేట మండలం, అరుంధతి వాడలో గల అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, అంగన్వాడీ కేంద్రంలోని సూపర్వైజర్ ను మరియు ఉద్యోగులను వివిధ విషయాలపై ప్రశ్నించారు. 13 మంది పిల్లలకు గాను ముగ్గురు పిల్లలు మాత్రమే ఉండడం, మధ్యాహ్నం 12 అయినప్పటికీ భోజనాన్ని తయారు చేయకపోవడం, రిజిస్టర్ లను సవ్యంగా నిర్వహించకపోవడం పట్ల అంగన్వాడి ఉద్యోగుల పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. అంగన్వాడి సూపర్వైజర్ అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేయకపోవడం పట్ల ఆమెపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

అదేవిధంగా ఈ విషయంపై సూపర్వైజర్ కు మరియు అంగన్వాడి కేంద్రంలో పనిచేసే ఉద్యోగులకు షోకాజు నోటీసులు జారీ చేశారు. త్వరలో ఇదే అంగన్వాడీ కేంద్రానికి మళ్ళీ వస్తానని, పూర్తిస్థాయిలో అంగన్వాడీ కేంద్రం నిర్వహించబడాలని ఆదేశించారు. అనంతరం, ఆర్డీవో కార్యాలయంలో జరిగిన సమీక్షలో ఈ విషయంపై ప్రస్తావిస్తూ



ఆర్డిఓ, తాసిల్దార్లు, అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీలో రాజంపేట ఆర్డిఓ మోహన్ రావు, రాజంపేట తహసీల్దార్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ సంబంధం పెట్టుకుందనే హత్య

**అన్నమయ్య సూర్య వాస్తవం:** అక్రమ సంబంధం పెట్టుకుందనే భార్యను భర్త హత్య చేసినట్లు మదనపల్లె డిఎస్పి ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా, నిమ్మనపల్లె దివిటివారిపల్లె వద్ద గత నెల 27రాత్రి దారుణ హత్యకు గురైన మహిళ కేసును ఛేదించినట్లు డిఎస్పి తెలిపారు. మృతురాలు పలమనేరు నాగులరాళ్లవీధికి చెందిన గణపతి భార్య భారతి(20)గా గుర్తించి, సీఐ సద్గురుడు, ఎస్ఐ లోకేష్ రెడ్డి కేసును లోతుగా దర్యాప్తుచేపట్టి గణపతిని మంగళవారం నిమ్మనపల్లె క్రాస్ లో అరెస్టు చేశారన్నారు. హత్య జరిగిన రోజు పొలం యజమాని రామాంజులు పూరిపాకలో భారతిని ఎవరో కొట్టినట్లు గమనించి వెళ్లి అడ్డు కోగా అతడిపైనా గణపతి కత్తితో దాడి చేసి పారిపోయాడన్నారు. కాగా భారతి పుట్టినిల్లు పెనుమూరు అన్నారు. తల్లి దండ్రులు నెల్లూరు జిల్లా కొవ్వూరు లో కూలి పనులు చేస్తుంటే భారతి అక్కడికి వెళ్ళిపోయి ప్రియుడు రవీతో అక్రమ



సంబంధం కొనసాగిస్తున్న బాధ భరించలేకపోయాడన్నారు. పిల్లల్ని పిలుసుకుపోదువు రమ్మని చెప్పి వచ్చాక చేపలు పట్టేందుకు నిమ్మనపల్లె ప్రాజెక్టుకు తీసుకొచ్చిన భర్త గణపతి ఈ హత్య చేసినట్లు తెలిపారు. ప్రతిభ కనబరసిన సిఐ, ఎస్ఐలను డిఎస్పి అభినందించారు.

## దేశ పునర్నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**పోరుమామిళ్ల సూర్య వాస్తవం:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ పోరుమామిళ్ల శాఖ ఆధ్వర్యంలో ఏబీవీపీ 76వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వివేకానంద భవన్ దగ్గర ఏబీవీపీ జెండాను ఆవిష్కరించారు.అనంతరం పోరుమామిళ్ల లోని వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో సెమినార్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఏబీవీపీ కడప జిల్లా కన్వీనర్ అభిలాష్ మాట్లాడుతూ జ్ఞానం, శీలం, ఏకతలే సాధనలుగా, జాతీయతే ఊపిరిగా దేశమే ప్రాణంగా, విద్యార్థి యువతను జాగృతం చేస్తూ సామాన్య విద్యార్థులను నాయకులుగా మలుస్తూ లాఠీలకు,తూటాలకు, ప్రాణాలకు భయపడకుండా నిరంతరం విద్యార్థుల సమస్యలపై పోరాటం చేస్తున్నటువంటి ఏకైక విద్యార్థి సంఘం ఏబీవీపీ అన్నారు. జాతీయ పునర్నిర్మాణం లక్ష్యంగా చేసుకొని స్వామి వివేకానందుని స్ఫూర్తిగా తీసుకొని వివేకానందుని మాట ఏబీవీపీ బాటగా మలుచుకొని ఈ దేశంలో విద్యారంగ సమస్యలపై అనుక్షణం పోరాటం చేస్తుందన్నారు.1949 జులై 9న ఢిల్లీ యూనివర్సిటీలో 5 మంది విద్యార్థులతో ప్రారంభించిన ఏబీవీపీ ఈరోజు 50 లక్షలకు పైగా సభ్యత్వం కలిగిన అతిపెద్ద విద్యార్థి సంఘం ఏబీవీపీ అన్నారు. ఇటువంటి ఏబీవీపీ ప్రారంభించబడిన రోజు జూలై 9వ తేదీని జాతీయ విద్యార్థి దినోత్సవంగా జరుపుకోవడం నిజంగా పండుగరోజని ఈ సందర్భంగా విద్యార్థి లోకానికి వారు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సమరతా సేవ ఫౌండేషన్ జిల్లా ప్రముఖ్ బాలరంగయ్య ,సమరతా సేవ ఫౌండేషన్ ప్రముఖ్ శ్రీనివాసులు రెడ్డి ,రమణ, కార్తీక్,సతీష్,అఖిల్,కృష్ణా, సుభాన్,తరుణ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉచిత ఇసుకపట్ల భవన కార్మికుల హర్షం



**కడప సూర్య వాస్తవం:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజలకు సొంతింట కల సాకారం చేయాలనే ఉద్దేశంతో తీసుకొచ్చిన ఉచిత ఇసుక విధానం రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది. అందులో భాగంగా కమలాపురం నియోజకవర్గంలోని పెండ్లిమర్రి మండలం పగడాలపల్లె గ్రామంలో ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణ చైతన్య రెడ్డి ఉచిత ఇసుక పంపిణీని ప్రారంభించారు. గత ప్రభుత్వ హయాంలో ఖరీదైన ఇసుక ఇప్పుడు ఉచితంగా లభిస్తుండడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు

## ఘనంగా ఇస్లామిక్ నూతన సంవత్సర వేడుకలు

**హిందూపురం టౌన్(సూర్య వాస్తవం)** ప్రజాస్వామ్య పునరుద్ధరణకు హజ్రత్ హుసేన్ బలి దానమే మొహర్రం, ఇస్లామిక్ నూతన సంవత్సర మొహర్రం వేడకలను సోమవారం హిందూపురం పట్టణంలో ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రహమత్ పురం డైరీ సర్కిల్ లో ఆహోలే సున్నతుల్ జమాత్ కమిటీ ఆధ్వర్యంలో మహబూబ్ దౌలా అధ్యక్షతన మొహర్రం ఇస్లామిక్ నూతన సంవత్సర్రం గుర్తుగా జెండా ఆవిష్కరణ చేశారు. టిడిపి సీనియర్ నాయకులు జే ఈ వెంకట స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణులకు వైద్య పరీక్షలు



**పాలసముద్రం సూర్య వాస్తవం:** పాలసముద్రం మండలం ప్రాథమిక ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి మాతత్వ సురక్ష పథకం కింద మండలంలోని 60 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు మంగళవారం నిర్వహించారు.వైద్య అధికారి మోహన్ కృష్ణ గర్భిణులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేశారు. రక్తహీనత, హై రిస్కులో ఉన్న 24 గర్భిణులను గుర్తించి వారికి ప్రత్యేక వైద్యసదుపాయాలు కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా గర్భిణులందరూ 185 మంది ఉన్నారని. ఇందులో 60 మంది హాజరయ్యారని, ప్రతి ఒక్క గర్భిణీ స్త్రీ ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రంలో కాన్పులు చేయించుకోవాలని వైద్య అధికారి వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో కమిటీ హెల్త్ ఆఫీసర్ జ్ఞాన శేఖర్, హాస్పిటల్స్ సూపర్వైజర్ మురళి కృష్ణ, ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## గూగూడు కుల్లాయి స్వామికి శాశ్వత హుండీ లెక్కింపు

**నార్పల సూర్య వాస్తవం** మహిమాన్వితుడు గూగూడు కుల్లాయి స్వామికి భక్తాదులు ఏడాది పొడవునా సమర్పించిన కానుకలను మంగళవారం ఆలయ అధికారిని సాకేతపురం శోభ ఆధ్వర్యంలో లెక్కించారు. దేవీపరివేక్షనాకు ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ హాజరయ్యారు. గూగూడు కుల్లాయి స్వామి శాశ్వత హుండీ ద్వారా రూ. 11,84,310 ఆదాయం రాగ, అన్నదాన హుండీ ద్వారా రూ.2, 49,071 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు హుస్సేనప్ప, గోపాలస్వామి గ్రామస్తులు ఓబులేసు, రాజన్న, నరసింహులు ,రాజన్న,జాఫర్ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ను సన్మానించిన రాష్ట్ర మంత్రి

**కడప సూర్య వాస్తవం:** కడప నగరం జడ్పీ సమావేశంలో కొత్తగా వచ్చిన కడప కలెక్టర్ కు స్వాగతం పలికి సన్మానించిన రవాణా శాఖ మంత్రివర్యులు రాంప్రసాద్ రెడ్డి



## ఘనంగా శోభయాత్ర



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** జాతీయ విద్యార్థి దినోత్సవం మరియు 76వ ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) కడప జిల్లా ప్రొద్దుటూరు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ప్రొద్దుటూరు నగరంలో శోభయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కోడూరు మల్లికార్జున మాట్లాడుతూ జాతీయ పునర్నిర్మాణమే ధ్యేయంగా స్వామి వివేకానంద చెప్పినటువంటి మాటలే బాటగా "విద్య జీవితం కోసం జీవితం దేశం కోసం" అంటూ గత 75 సంవత్సరాలుగా ఈ దేశంలోని విద్యార్థిలోకాన్ని ఏబివిపి అనే నాలుగు అక్షరాలు జాతీయ భావాలు కలిగినటువంటి విద్యార్థులను తయారు చేస్తూ 1949 జులై 9న ఢిల్లీలో ప్రారంభమైన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ భారత్ మాతాకీ జై నినాదమే నిత్య ప్రేరణ అని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ ప్రొద్దుటూరు భాగ్ కన్వీనర్ శరత్ కుమార్, నగర కార్యదర్శి శివ నారాయణ, హాస్టల్ కన్వీనర్ శ్రవణ్, సోషల్ మీడియా కన్వీనర్ సోహైల్, యస్ ఫ్ యస్ కన్వీనర్ వెంకటేష్, మహేష్ బాబు, సంతోష్, అభినయ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరులో మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేయాలి : ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి

**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** ప్రొద్దుటూరులో మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ ను కోరారు. అమరావతిలోని వెలగపూడి రాష్ట్ర సచివాలయం నందు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ప్రొద్దుటూరు వాసి సత్యకుమార్ ని ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి కలసి మాట్లాడారు. పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది కొరత లేకుండా చూడాలని కోరారు. ప్రొద్దుటూరులోని జిల్లా ఆసుపత్రి నందు వైద్యులు, నర్సుల కొరత మరియు కార్పొరేట్ ఆసుపత్రికి అనుగుణంగా జిల్లా ఆసుపత్రిని అభివృద్ధి చేయాలని కోరారు. ప్రధానంగా ఎన్నికల హామీలో భాగంగా ప్రొద్దుటూరుకు మెడికల్ కాలేజీని తీసుకొస్తామని చెప్పినందున త్వరలో ఒక ప్రణాళిక రూపొందించాలని వివరించారు.



## ఉచిత ఇసుక హామీని నెరవేర్చిన సీఎం చంద్రబాబు

**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** ఉచిత ఇసుక హామీని సీఎం చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే నెరవేర్చి ప్రయోజనం చేకూర్చారని మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బచ్చల పుల్లయ్య తెలిపారు. మంగళవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని టిడిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జీవో 43 తో ఇసుక విధానంపై పాత జీఓలన్నీ రద్దయ్యాయని వివరించారు. ఉచిత ఇసుక పాలసీ ప్రజలకు ప్రయోజనకరమని, ఎన్నికల మేనిఫెస్టోలో చంద్రబాబు చెప్పిన విధంగా అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచిత ఇసుక పాలసీ తీసుకొని వచ్చారని, దీని ద్వారా కేవలం రవాణా, సీనరీ ఛార్జ్, జీఎస్టీ చెల్లించడం వలన ఇసుక లబ్ధిదారులు పొందవచ్చుని వివరించారు. ఉచిత ఇసుక పాలసీ వలన పేదల సొంతింటి కల నెరవేరనుందని, భవన నిర్మాణ రంగం ఊపందుకోనున్నదని తెలిపారు. ఉచిత ఇసుక పాలసీ జీవో 43ను విడుదల చేయడం అభినందనీయమని, ఈ జీఓ రావడంతో ఇసుక పాలసీ పై వున్న పూర్వ జీఓలన్నీ రద్దయాయని తెలిపారు. గత ప్రభుత్వం ఇసుకలో 50 వేల కోట్లు దోపిడీ చేసిందని, ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఇసుకలో భారీ కుంభకోణం చేశారని ఆరోపించారు. ప్రొద్దుటూరులో జగనన్న కాలనీ నిర్మాణాల పేరుతో కోట్ల రూపాయల ఇసుకను వైకాపా నాయకులతో కలిసి అధికారులు దోచుకున్నారని విమర్శించారు. త్వరలో అవినీతి చేసిన అధికారులమీద చర్యలు తప్పవని స్పష్టం చేశారు. నూతన ఇసుక పాలసీ ద్వారా జిల్లా కలెక్టర్ అధ్యక్షతన, స్థానిక అధికారులతో కలిసి నూతన కమిటీ ఏర్పాటవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఘంటశాల వెంకటేశ్వర్లు, పొదావుల వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్ర సచివాలయంలో పలువురు మంత్రులతో బత్యాల భేటీ

**రాజంపేట టౌన్ సూర్య వాస్తవం :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం అమరావతిలో మంగళవారం నాడు జలవనరుల శాఖ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు., విద్యుత్ శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్., ప్రొహిబిషన్ ఎక్సైజ్ – గనులు భూగర్భ శాస్త్ర శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర., వ్యవసాయ, పశుసంవర్ధక, మార్కెటింగ్, సహకార మరియు మత్స్య శాఖ మంత్రివర్యులు కింజారపు అచ్చెన్నాయుడు కలసి రైల్వేకోడూరు, రాజంపేట అభివృద్ధి విషయాలపై చర్చించిన మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చెంగల్ రాయుడు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వేకోడూరు, రాజంపేట నియోజకవర్గాలు జిల్లా, మెడికల్ కాలేజ్ లేకుండా పోయా, అన్నమయ్య డ్యాం వైసీపీ నాయకులు స్వలాభం కోసం తెగిపోయేలా చేసి ఎన్నో ప్రాణాలు పొట్టను పెట్టుకున్నారని ఇప్పటికీ చుట్టుపక్కల చాలా ప్రాంతాల్లో తాగునీరు సాగునీరు లేక ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అలాగే రాజంపేట,రైల్వేకోడూరు





నియోజకవర్గాలు అభివృద్ధిలో రాష్ట్రంలోనే చాలా వెనకబడి ఉన్నాయని ఈ రెండు నియోజకవర్గాల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. అలాగే పలు సమస్యలను వినతిపత్రాల రూపంలో కూడా బత్యాల వివిధ శాఖల మంత్రులకు అందజేయగా దీనికి అందరూ మంత్రులు సానుకూలంగా స్పందించారని తెలిపారు., ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు రాష్ట్ర నాయకులు సోమలరాజు చంద్రశేఖర్ రాజు, రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్, రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి అద్దేపల్లి ప్రతాప్ రాజు, రాజంపేట పట్టణ అధ్యక్షుడు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, కస్తూరి సుధాకర్, సింగనమల నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in

బుధవారం
10 జూలై 2024

# ప్రజాసేవే పరమార్ధంగా.. ప్రభుత్వం నడుస్తోంది : మంత్రి మండిపల్లి

**-జెడ్పి చైర్ పర్సన్ జేష్టాడి శారద అధ్యక్షతన..**
**వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల ఉమ్మడి జడ్పి సర్వసభ్య సమావేశం**
**-జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి తోపాటు వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల జేసిలు హాజరు**






**కడప సూర్య వాస్తవం:** ప్రజాసేవే పరమార్ధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసమే.. అంకిత భావంతో పనిచేస్తోందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం ఉదయం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో.. జెడ్పి చైర్ పర్సన్ జేష్టాడి శారద అధ్యక్షతన వైఎస్ఆర్, అన్నమయ్య ఉమ్మడి జిల్లాల జడ్పి సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సర్వసభ్య సమావేశానికి.. వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి తోపాటు రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖామంత్రి మండిప్లలి రాంప్రసాద్ రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీలు రాంగోపాల్ రెడ్డి, రమేష్ యాదవ్, రామచంద్రారెడ్డి, కమలాపురం, బద్వేలు, మైదుకూరు, రాజంపేట ఎమ్మెల్యేలు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, డా. డి.సుధ, పుట్టా సుధాకర్ యాదవ్, ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల జేసీలు గణేష్ కుమార్, ఫర్మాన్ అహ్మద్ ఖాన్, జెడ్పి సీఈవో సుధాకర్ రెడ్డి, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు.రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రజ సేవకే అంకితమైందని, ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా ప్రతి స్థానిక సమస్యను తీర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ప్రజలకు సేవ చేసేందుకే ప్రభుత్వం నడుస్తోందని.. దార్శనికుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు మేలు చేసేందుకే అధికారాన్ని చేపట్టడం జరిగిందనన్నారు. ఇప్పటి వరకు చేపట్టిన అన్ని అభివృద్ధి పలనులకు సంబంధించి ప్రభుత్వం అన్ని రకాల పెండింగ్ ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతోందన్నారు. గత ప్రభుత్వంలో చేపట్టి ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న పనుల వివరాలను.. రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతామన్నారు. గత ప్రభుత్వంలో పెండింగులో ఉన్న విద్యార్థుల రీయింబర్స్మెంట్ మొత్తాన్ని చెల్లించేందుకు చర్యలు చేపడుతామన్నారు. తమ ప్రభుత్వం భవిభారత పౌరులైన విద్యార్థుల అభివృద్ధికి ఆటంకం కాదని.. మంత్రి పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో అధికారులతో పాటు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యంతో పనిచేయాలన్నారు. సర్వసభ్య సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలను జిల్లా యంత్రాంగం పరిధిలో లేనివాటిని.. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తామని అన్నారు. సర్వసభ్య సమావేశంలో లేవనెత్తిన సమస్యలను సంబంధిత శాఖల అధికారులు బాధ్యతగా తీసుకుని పరిష్కారం చూపాలన్నారు. జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి వై ఎస్సార్ జిల్లాను రాష్ట్రంలో ఆదర్శవంతమైన జిల్లాగా నిలపాలని కోరారు. వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మాట్లాడుతూ... సర్వసభ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలని... పరిశీలించి వచ్చే సమావేశం నాటికి అన్ని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అలాగే జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలపై అన్ని చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పలువురు జడ్పిటిసి, ఎంపిటిసి లు లేవనెత్తిన పలు అంశాలకు వచ్చే జెడ్పి సర్వసభ్య సమావేశం నాటికి పరిష్కారాలు చూపుతూ 100% సత్ ఫలితాలని సాధించాలని అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరూ ప్రోటోకాల్ నిబంధనలు పాటిస్తేనే.. వ్యవస్థ పటిష్టంగా ఉంటుందన్నారు. అధికారులు సమస్యలపై దృష్టి సారించి.. పరిష్కార మార్గాలు వెతకాలన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ముందుకెళ్లాలన్నారు. సమావేశంలో తొలుత జెడ్పీ చైర్ పర్సన్ జేష్టాడి శారద మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా వైయస్సార్ జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శంగా, రూపొందించడానికి జిల్లా ప్రజాపరిషత్ అధికార యంత్రాంగం, ప్రజా పరిషత్ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధుల సమన్వయంతో సమిష్టి కృషితో ముందుకెళతామన్నారు. అంతేకాకుండా.. అన్నమయ్య జిల్లాలో.. శాఖల వారీగా అన్ని రకాల అభివృద్ధి పథకాలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు సంతృప్త స్థాయిలో అందేలా ఉమ్మడి జిల్లాల పరిషత్ పరిధిలో అన్ని రకాల అభివృద్ధి కార్యాచరణ జరుగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక పథకాలను ప్రజల చెంతకు చేర్చడంలో.. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు బాధ్యతతో, కార్యదీక్షతో, చిత్త శుద్ధితో పనిచేయాలని ఆమె కోరారు.సభ ప్రారంభానికి ముందు.. జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి.. గౌరవ సభ్యులైన ఎంపీ, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలను శాలువా, పులా గుచ్ఛంతో సత్కరించారు. జలజీవన్ మిషన్ ద్వారా 2024 నాటికి అన్ని గ్రామీణ ప్రాంతాల్లో 100% నివాసాలకు కుళాయి కనెక్షన్లు ఇవ్వాలనే ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా.. 8073 గృహాలకు కుళాయి కనెక్షన్లు ఇచ్చి 100% లక్ష్యాన్ని సాధించడం జరిగిందన్నారు.వాటర్ గ్రిడ్ లో భాగంగా రూ.480 కోట్ల వ్యయంతో పులివెందుల నియోజకవర్గ ప్రజలకు త్రాగునీరు అందించే లక్ష్యంతో.. చిత్రవతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ద్వారా ఏడాదికి 0.87 టీఎంసీల నీటిని వినియోగించే ప్రాజెక్టు పనులు పురోగతిలో ఉన్నాయి. ఇప్పటివరకు రూ.188.60 కోట్లు ఖర్చు చేయడం జరిగింది.డిఆర్డిఏ ప్రాజెక్టు పరిధిలో జిల్లాలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో భాగంగా.. 279477 మంది మహిళలు కలిసి.. 27590 స్వయం సహాయక సంఘాలుగా ఏర్పడి గ్రామీణ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతూ.. మహిళా సాధికారతను కూడా సాధిస్తున్నారు. పింఛన్ భరోసా కింద మే 2024 నాటికి జిల్లాలో 84,503 మంది పింఛన్ దారులకు సచివాలయ సిబ్బంది ద్వారా రూ.70.12 కోట్లు పంపిణీ చేయడం జరిగింది. అలాగే.. 1,81,882 మంది పెంచన్ దారులకు రూ.54.56 కోట్లు వారి బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేయడం జరిగింది. ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా.. ప్రభుత్వం అన్ని రకాల పెన్షన్లను పెంపుదల చేయడం జరిగింది.సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలో జిల్లాలో పాఠశాల విద్యకు 53 వసతి గృహాలు, 15 కళాశాల విద్యార్థులకు వసతి గృహాలు నిర్వహణలో ఉన్నాయన్నారు. 2024-25 సం గాను మొత్తం 4683 మంది ప్రీమెట్రిక్, 1388 పోస్ట్ మెట్రిక్ విద్యార్థులు వసతి పొందుతున్నారన్నారు. అంతేకాకుండా.. విద్యార్థులకు ఫీ రీ ఎంబర్స్మెంట్, జీవన్ జ్యోతి విద్యుత్ పథకం, డప్పు కళాకారుల పెన్షన్, చర్మకారుల పెన్షన్ పథకాల అమలు ప్రణాళికాబద్ధంగా జరుగుతోంది. జిల్లాలో 5,49,744 రైస్ కార్డులకు గాను..16,62,631 మంది సభ్యులు లబ్ది పొందుతున్నారు. అలాగే అంత్యోదయా అన్న యోజన ద్వారా 36,608 కార్డులకు గాను 99,948 మందితో కలిపి.. జిల్లాలో మొత్తం 5,86,352 కార్డులకు గాను 17,62,579 మంది సభ్యులు చౌక బియ్యం లబ్ది పొందుతున్నారు. ఇందులో ఈ-పాస్ ద్వారా 1239 కార్డులకు, ఆన్ లైన్ ద్వారా 1233 మంది రేషన్ సరుకులు అందుకుంటుండగా.. 366 ఎం.డి.యూ ల ద్వారా చౌక బియ్యం, సరుకుల పంపిణీ జరుగుతోంది.











## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు



సిద్ధవటం సూర్య వాస్తవం:ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని సిద్ధవటం ఎన్ఫోర్స్మెంట్ సీఐ నాగరాజు, ఎస్సై పెద్ద ఓబన్న లు హెచ్చరించారు. సిద్ధవటం మండలంలోని టక్కోలు, కడపాయపల్లి గ్రామాల్లో మంగళవారం రెవిన్యూ అధికారులతో కలిసి ఇసుక అక్రమ రవాణా జరగకుండా గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్రిలాడుతూ ప్రజా అవసరాలకు ఇసుకను ప్రభుత్వం నిర్ణయించిన ఇసుక రీచ్ వద్ద నుంచే తీసుకెళ్లాలని సూచించారు. అలాగాకుండ ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

## బంజరు భూములను పేదలకు పంపిణీ చేయాలి




**రైల్వే కోడూరు (సూర్య వాస్తవం):** రైల్వే కోడూరు మండలం అనంతరాజుపేట పంచాయితీ నారాయణరాజు పోడు గ్రామంలో అర్హులైన పేదలకు భూములు పంపిణీ చేయాలని సిపిఐ నాయకులు మంగళవారం రాజంపేట ఆర్డీవో కార్యాలయం ఎదుట సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. రాజశేఖర్, మొగల్ వినయ్, శివ ఆధ్వర్యంలో రాజంపేట ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అధికారులకు వినతి పత్రం అందజేశా రు. 1/4 సర్వే నెంబర్లు 250 ఎకరాలకు పైగా బంజరు భూములు ఉన్నాయి, అవి వెంటనే ప్రభుత్వం పేదలకు ఇవ్వా లని కోరారు.

## ప్రభుత్వాసుపత్రిలో శుద్ధ జల కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కేఈ



**పత్తికొండ టౌన్ (సూర్య వాస్తవం):** పత్తికొండ నియోజకవర్గ లోని ప్రభుత్వాసుపత్రిలో మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రభుత్వాసుపత్రికి వచ్చే రోగుల కొరకు మంగళవారం నాడు పత్తికొండ ఎమ్మెల్యే కే శ్యాంబాబు చేతుల మీదుగా ప్రారంభించారు. మంగళవారం నాడు పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు చేతుల మీదుగా ప్రారంభించారు. రోగులకు తాగునీటి సమస్య లేకుండా శుద్ధజల కేంద్రాన్ని ఏర్పాటు చేసినందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు

## స్థల వివాదంలో అక్కపై గొడ్డలితో దాడి చేసిన తమ్ముడి అరెస్టు

**అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం) :** గార్లదిన్నె మండలం పెనకచర్ల గ్రామంలో అక్క మహబూబిపై గొడ్డలితో దాడి చేసిన తమ్ముడు జిలానిని గార్లదిన్నె పోలీసులు అరెస్టు చేశారు. స్థల విషయంలో అక్క, తమ్ముడిల మధ్య ఈరోజు గొడవ తలెత్తిందని... ఇదే విషయంలో తమ్ముడు జిలాని స్వయాన తన అక్క మహబూబిపై గొడ్డలితో దాడి చేశాడన్నారు. గాయపడిన అక్క ఆసుపత్రిలో చికిత్స పొందుతోందన్నారు. ఈ ఘటనపై గార్లదిన్నె పోలీసులు కేసు నమోదు చేసి తక్షణమే గొడ్డలితో దాడి చేసిన తమ్ముడు జిలానిని అరెస్టు చేశారన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి లో గర్భిణీ మహిళలకు పౌష్టికాహారాన్ని అందించిన ఎంఎల్ఏ కే ఈ

**పత్తికొండ టౌన్ ( సూర్య వాస్తవం) :** పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రి లో గర్భిణీ మహిళలకు పౌష్టికాహారాన్ని అందించారు ఎమ్మెల్యే జై శ్యాం కుమార్ మంగళవారం నాడు స్థానిక పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని సంకల్పంతో ఎమ్మెల్యే శ్యామ్ కుమార్ పౌష్టికాహారాన్ని అందించారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి అనేక చికిత్సల నిమిత్తం వచ్చే రోగులకు అనేక సదుపాయాలను కల్పించాలని ప్రభుత్వం తరపున ఎటువంటి సహకారాలైన అందించడానికి సిద్ధంగా ఉన్ననని ఎమ్మెల్యే శ్యాం కుమార్ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తుగ్గలి నాగేంద్ర ,గారు బత్తిన వెంకటరాముడు, రామానాయుడు గారు,మనోహర్ చౌదరి గారు ,జొన్నగిరి వెంకటేశ్వర్లు గారు ,పుండుకూర బ్రహ్మయ్య ,భాస్కర్ , చెక్కగోపాల్ ,వాకిట శ్రీనివాసులు గారు మరియు కార్యకర్తలు నాయకులు ప్రజలు భారీ ఎత్తున కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగినది.











## జిల్లా అభివృద్ధికి కలిసికట్టుగా నడుద్దాం

**(మొదటి పేజీ తరువాయి)** ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, గుమ్మనూరు జయరాం, జెసి.అస్మిత్ రెడ్డి, దగ్గుపాటి ప్రసాద్, ఎం.ఎస్.రాజు, పల్లె సింధూర రెడ్డి, అమిలినేని సురేంద్రబాబు, బండారు శ్రావణిశ్రీ, కందికుంట వెంకటప్రసాద్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, జడ్పి డిప్యూటీ సీఈవో లలితాబాయి, ఉమ్మడి జిల్లాలకు చెందిన వివిధ శాఖల జిల్లా అధికారులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, తదితరులు పాల్గొన్నారు.



ఈ సందర్భంగా ఆగలి జడ్పిటిసి మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 24 గంటల్లోనే 80 శాతం పైగా పెన్షన్లను పెంచడం జరిగిందని, పెన్షన్లను ఒకేసారి 3 వేల రూపాయల నుంచి 4,000 రూపాయలకు పెంచారని, పెన్షన్లను పెంచినందుకు ధన్యవాదాలు తెలుపుతూ తీర్మానం చేయాలని కోరారు. ఈ సందర్భంగా రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం తెచ్చిన పెన్షన్ల పెంపుదలను రాజకీయాలకు అతీతంగా, ఆర్థిక సహాయాన్ని ఒకేసారి 4 వేలకు పెంచిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎన్డీఏ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రజాప్రతినిధులు తీర్మానాన్ని ఆమోదించాలన్నారు. పెన్షన్ల పంపిణీ అమలులో ఏవైనా లోటుపాట్లు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం హిందూపురం ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లను అందిస్తామని, ఎక్కడ తొలగించేది లేదన్నారు. ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసే తీర్మానాన్ని ఆమోదించాలన్నారు. తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి మాట్లాడుతూ ఎవరైతే అర్హులు ఉన్నారో వారందరికీ పెన్షన్లు అందేలా చూస్తామన్నారు. మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు మాట్లాడుతూ అర్హులైన అందరికీ పెన్షన్ ఇవ్వడం ప్రభుత్వ లక్ష్యం అని, భవిష్యత్తులోనూ అందజేస్తామని, ప్రజల అభివృద్ధి కోసం తామంతా అండగా ఉంటామన్నారు. జెడ్పి చైర్ పర్సన్ మాట్లాడుతూ తీర్మానాన్ని పొందుపరుస్తామన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశంలో సభ్యులు సమస్యలు లేవనెత్తారు. అనంతపురం రూరల్ జెడ్పిటిసి చంద్రకుమార్ మాట్లాడుతూ ఒక జడ్పిటిసిని అవమానించడం జరిగిందని, జెడ్పి డిప్యూటీ సిఈఓపై చర్యలు తీసుకోవాలన్నారు. మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు మాట్లాడుతూ జడ్పిటిసిని అవమానించడం తగదని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సంఘటన ఆరు నెలల కిందట జరిగిందని, ఎంపీ, ఎమ్మెల్యేలు అందరూ మద్దతు తెలుపుతున్నామని, ప్రజల నుంచి ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులను గౌరవించాలన్నారు. గుడిబండ జడ్పిటిసి మాట్లాడుతూ తాను అపాయింట్మెంట్ అడిగితే డిప్యూటీ సీఈవో ఇవ్వలేదని, అవమానించారని, ఎస్సీ జడ్పిటిసి పట్ల ధిక్కరంగా మాట్లాడడం, అవమానించారన్నారు. గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఏ జడ్పిటిసికి న్యాయం జరగలేదని, మా ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని, అభివృద్ధికి సహకరించాలని కోరారు. రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ జాయింట్ కలెక్టర్ ని విచారణ అధికారిగా నియమించి సీఈవో, డిప్యూటీ సీఈఓలపై విచారించాలన్నారు. ప్రజాప్రతినిధులను అగౌరవపరచడం తగదని, ఎవరు ఫోన్ చేసినా గౌరవం ఇచ్చేలా మసులుకోవాలని అధికారులందరికీ తెలియజేయగలరన్నారు. అనంతపురం రూరల్ జెడ్పిటిసి మాట్లాడుతూ అధికారుల ద్వారా మాత్రమే అవమానాలు జరుగుతున్నాయన్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ గౌరవ ప్రజా ప్రతినిధులు ఈ అంశాన్ని తమ దృష్టికి తీసుకువచ్చారని, ఖచ్చితంగా విచారణ చేయించి ఎలాంటి చర్యలు తీసుకోవాలో తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజాప్రతినిధుల ప్రోటోకాల్ ఉల్లంఘించేందుకు వీలులేదని, వారు వచ్చినప్పుడు కూర్చుని వారితో మాట్లాడి వారికి సమాధానం చెప్పాలన్నారు. ఈ విషయమై సోమవారం అన్ని శాఖల జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి తెలియజేస్తామన్నారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా అభివృద్ధికి సభ్యులంతా కలిసికట్టుగా పనిచేస్తామన్నారు. ఈ సందర్భంగా నార్పల జడ్పిటిసి మరియు జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు నాగరత్నమ్మ మాట్లాడుతూ గూగూడు కుళాయి స్వామి ఉత్సవాలకు లక్షలాదిమంది భక్తులు వస్తున్నారని, అక్కడ సులబ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలన్నారు. నార్పల ఎస్సీ కాలనీలో, కొత్త బస్టాండ్ లో, మండలంలోని ఇతర గ్రామాలలో నీటి సమస్య ఉందని, పరిష్కరించాలన్నారు. బ్రహ్మసముద్రం జడ్పిటిసి మాట్లాడుతూ మండలంలో నాగిరెడ్డిపల్లికి ఆర్వో వాటర్ ప్లాంట్ మంజూరు అయిందని, ఇంకా బోరు వేయించలేదన్నారు. కంబదూరు జడ్పిటిసి మాట్లాడుతూ మండలానికి మంజూరైన రూర్బన్ స్కీం మధ్యలోనే ఆగిందని, అభివృద్ధి పనులు కొనసాగించాలన్నారు. ముదిగుబ్బ జడ్పిటిసి మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో సత్య సాయి స్కీమ్ కింద తాగునీరు కొంచమే వస్తోందని, వాచ్మెన్లు త్వరగా నియమించాలన్నారు. విడపనకల్లు జడ్పిటిసి హనుమంతు మాట్లాడుతూ జడ్పిటిసిలకు గౌరవం ఇవ్వాలని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని, సమస్యలు పరిష్కరించాలన్నారు. గుంతకల్లు జడ్పిటిసి మాట్లాడుతూ రైతులకు పంటల సాగుపై సలహాలు, సూచనలను ఏడిఏలు, ఏవోలు అందించేలా చూడాలన్నారు. విడపనకల్లో జడ్పిటిసి మాట్లాడుతూ ప్రైవేట్ ఆస్పత్రుల్లో మినిమం ఫీజులు వసూలు చేసేలా చూడాలన్నారు. ఆత్మకూరు ఎంపీపీ మాట్లాడుతూ పీహెచ్సీలో రాత్రివేళ డాక్టర్లు అందుబాటులో ఉండేలా చూడాలని, వాచ్మెన్, స్వీపర్ లను నియమించాలన్నారు. బ్రహ్మసముద్రం జడ్పిటిసి మాట్లాడుతూ బ్రహ్మసముద్రంకి డాక్టర్ ని నియమించాలన్నారు. రొళ్ల జడ్పిటిసి మాట్లాడుతూ మండలంలో ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లాలకు చెందిన వివిధ శాఖల జిల్లా అధికారులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజులు నియంత్రించండి

**రాజంపేట సూర్య వాస్తవం టౌన్ :** రాజంపేట ఆర్డీవో కార్యాలయంలో అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి గారినీ కలిసి సంక్షేమ హాస్టల్ సమస్యలపై అదేవిధంగా కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలో ఫీజు నియంత్రణ చట్టం పటిష్టంగా అమలు చేయాలని వినతి పత్రం అందజేసిన ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎసు జిల్లా అధ్యక్షుడు నేతి నాగేశ్వరఈ సందర్భంగా నాగేశ్వర కలెక్టర్ గారి తో మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ హాస్టల్లో విద్యార్థులు చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారని సొంతభవనాలు లేక విద్యార్థులు హాస్టల్ వార్డెన్స్ వ్యవస్థలు పడుతున్నారని ఉన్న ప్రభుత్వ భవనాల కూడా శిధిలా వ్యవస్థకు చేరుకున్నాయని జిల్లాలో ఉన్న పలు భవనాలలో పై పెచ్చులు ఊడి విద్యార్థులు పై పడినటువంటి సంఘటనలు చాలానే ఉన్నాయని అదేవిధంగా ఎస్సీ బీసీ ఎస్టి మైనారిటీ హాస్టల్ వార్డెన్ల కొరతల ఉండటంవల్ల విద్యార్థులకు క్రమంగా సంఖ్య తగ్గిపోతుందని హాస్టల్లో సిబ్బంది కుక్ కమాటి వాచ్మెన్ వంటి పోస్టులు కొరత ఎక్కువగా ఉందని అదేవిధంగా హాస్టల్ కు సకాలంలో బిల్లులు అందక హాస్టల్ వార్డెన్స్ చాలా ఇబ్బందిగా ఎదుర్కొంటున్నారని పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని వారు తెలిపారు. జిల్లాలో కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యం పాఠ్య పుస్తకాలు స్టేషనరీ అలాగే జిల్లాలో చాలా పాఠశాలలో సీబీఎస్సీ ఐఐటి వంటి పేర్లతో విద్యార్థి తల్లిదండ్రుల నుండి ఇప్పటికే వేలాది రూపాయలు వసూలు చేశారని ఈ విషయాల పైన స్థానిక ఎంఈఓ లకు జిల్లా విద్యాశాఖ అధికారులకు విన్నవించినప్పటికీ ఏ మాత్రం ఫలితం లభించక పోయిందన్నారు. రాజంపేటలో స్థానిక విద్యాశాఖ అధికారులకు ఈ విషయాల పైన చాలాసార్లు వినతి పత్రాల రూపంలో తెలిపినప్పటికీ వారిని ఎటువంటి విచారణగానే స్పందన గాని లేకపోయిందని మీకు తెలియజేస్తున్నామన్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులపై విచారణ చేపట్టి ఈ కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలో ఫీజు నియంత్ర చట్టాలను పటిష్టంగా అమలు చేసి ప్రతి తరగతి విద్యార్థుల ఫీజులు పట్టికలను ఏర్పాటుచేసి తల్లిదండ్రులకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకొని పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు విద్యను అందించే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు.


పులివెందుల, వైజాగ్, అనంతపురం, హిందూపురం పట్టణాల్లో నిర్మిస్తున్న ఏపి హౌసింగ్ గృహాలకు,
మా బ్రిక్స్ సరఫరా చేశాము. మరియు పులివెందుల మెడికల్ కళాశాల భవనాల నిర్మాణానికి మా బ్రిక్స్(ఆర్‌బిఐ) ను
సరఫరా చేశాము. గన్నవరం, రేణిగుంట ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్టు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి, మరియు
కడప ఎయిర్‌పోర్టు పార్కింగ్ టైల్స్‌కు సరఫరా చేశామని తెలుపుటకు సంతోషిస్తున్నాము. కాంక్రీట్ బ్రిక్స్
53 గ్రేడ్ ఓపిసి సిమెంట్‌తో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో
అధునాత సాంకేతిక పరిజ్ఞాంతో కూడిన మిషనరీతో మా వద్ద రోజుకు 50 వేల నుండి లక్ష బ్రిక్స్
పటిష్టమైన (3x4x9)-(6x8x12)-(6x8x16) (4x8x12)-(4x8x16) ఇంటర్ లాకింగ్ బ్రిక్స్, పార్కింగ్ టైల్స్,
పేవర్ బ్లాక్స్, కాంపౌండ్ వాల్ ప్లేట్స్, పోల్స్ తయారు చేసి మీరు కోరిన ప్రదేశానికి సప్లై చేయబడును.
Interlocking Pavers
ట్రాన్స్‌పోర్టు, లోడింగ్ అన్ లోడింగ్ సౌకర్యం కలదు. ఇంకా నిర్మాణ పనులకు కావలసిన మెటీరియల్
సెంటరింగ్, బార్బెండింగ్, స్టీల్ వర్క్ మరియు మ్యాన్ పవర్ సప్లై సౌకర్యము కలదు.
బ్రిక్స్ కావాల్సిన వారు
ఈ క్రింది నెంబర్లకు సంప్రదించండి.
సెల్ : 7672042522, 8500425222,
8500425111 .
RBI
BRICKS
RELIABLE BRICK INDUSTRIES
ఇట్లు మీ....
మొగల్ ఇర్షాద్ బేగ్
కదిరి
సెల్ : 76720 42522, 85004 25222,
85004 25111